**03–02–2020**

**అమరావతి**

- అమరావతి: ఇరిగేషన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష
- జలవనరులశాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ సహా, అధికారులు హాజరు
- పోలవరం సహా ప్రస్తుతం నడుస్తున్న సాగునీటి ప్రాజెక్టులు, చేపట్టబోయే సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్ రెడ్డి సమీక్ష
- రాయలసీమలో కరువు నివారణ కోసం చేపట్టాల్సిన కాల్వల విస్తరణ, ఆర్ అండ్ ఆర్ తదితర ప్రతిపాదనలను సీఎంకు వివరించిన అధికారులు
- గోదావరి –కృష్ణా లింకేజీ ప్రతిపాదనలను సీఎం ముందు ఉంచిన అధికారులు
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపైనా ప్రణాళికను సీఎంకు వివరించిన అధికారులు
- గోదావరి – కృష్ణా నదుల అనుసంధానంపై తయారుచేసిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించిన సీఎం
- మార్పులు, చేర్పులపై సమావేశంలో సుదర్ఘీ చర్చ
- గోదావరి–కృష్ణ అనుసంధానంలో వ్యయం తగ్గింపు, శరవేంగా పూర్తయ్యే మార్గాలపై అధికారులనుంచి నిశితంగా వివరాలు అడిగిన సీఎం
- ప్రతిపాదనల్లో మార్పులు చేర్పులపై అధికారులకు సీఎం సూచనలు-వీటిపై మరింత అధ్యయనం చేయాలన్న సీఎం
- అనుసరించాల్సిన సాంకేతి పరిజ్ఞానం, నిర్దేశిత సమయంలోగా ప్రాజెక్టు పూర్తయ్యే మార్గాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం

- ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులు, రాయలసీమలో కరువు నివారణ కోసం చేపట్టాల్సిన కాల్వల విస్తరణ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై అడుగులు ముందుకు వేయాలన్న సీఎం
- దీనికి సంబంధించి ఆర్థికపరమైన అంశాలను పరిశీలించి తుది ప్రణాళిక సిద్ధంచేయాలన్న సీఎం
- పోలవరం నుంచి విశాఖపట్నంకు ప్రత్యేక పైపులైన్‌పై కూడా ప్రణాళిక సిద్ధంచేయాలన్న సీఎం
- పోలవరం, వెలిగొండ, చిత్రావతి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్‌పై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలన్న సీఎం
- పోలవరం మినహా ప్రస్తుతం కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులకు రూ.25,698 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- రాయలసీమ కరువు నివారణ పనులకోసం రూ. 33,869 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- ఉత్తరాంధ్ర సుజలస్రవంతి కోసం రూ.15,488 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా

............